సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 28/06/2019**

## అంబుడ్స్మన్ మూడవ కార్యాలయాన్ని న్యూ ఢిల్లీ లో ఆర్‌బిఐ ప్రారంభించింది

డిసెంబర్ 5, 2018 నాటి ద్రవ్య విధాన ప్రకటనలో ప్రకటించినట్లుగా, భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) డిజిటల్ లావాదేవీల కోసం అంబుడ్స్మన్ పథకాన్ని (ఓఎస్‌డిటి) జనవరి 31, 2019 న ప్రారంభించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు, న్యూ ఢిల్లీ వద్ద బ్యాంకింగ్ అంబుడ్స్మన్ (బిఓ) మూడవ కార్యాలయాన్ని మరియు డిజిటల్ లావాదేవీల కొరకు అంబుడ్స్మన్ (ఒడిటి) కార్యాలయాన్ని (న్యూ ఢిల్లీ-III) బ్యాంకింగ్ అంబుడ్స్మన్ పథకం మరియు ఓఎస్‌డిటి క్రింద పరిష్కారాల కోసం పెరుగుతున్న అవసరాల కొరకు ఏర్పాటు చేసింది. ఈ కార్యాలయం జూలై 1, 2019 నుండి అమలులోకి వస్తుంది

జూలై 1, 2019 నుండి అమలులోకి వచ్చే బిఓ మరియు ఒడిటి, న్యూ ఢిల్లీ I, II మరియు III యొక్క ప్రాదేశిక అధికార పరిధి మరియు ఇ-మెయిల్ ఐడిలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

| **క్రమ సంఖ్య** | **బిఓ / ఒబిటి** | **ప్రాదేశిక అధికార పరిధి** | **ఇమెయిల్ ID** |
|---|---|---|---|
| 1 | న్యూ ఢిల్లీ I | ఉత్తర, వాయువ్య, పశ్చిమ, నైరుతి న్యూ ఢిల్లీ మరియు న్యూ ఢిల్లీ దక్షిణ జిల్లాలు | **bonewdelhi1@rbi.org.in** (బిఓ కొరకు) **odtnewdelhi1@rbi.org.in** (ఒడిటి కొరకు) |
| 2 | న్యూ ఢిల్లీ II | హర్యానా (పంచకుల, యమునా నగర్ మరియు అంబాలా జిల్లాలు మినహా) మరియు ఉత్తర ప్రదేశ్ లోని ఘజియాబాద్ మరియు గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలు | **bonewdelhi1@rbi.org.in** (బిఓ కొరకు) **odtnewdelhi1@rbi.org.in** (ఒడిటి కొరకు) |
| 3 | న్యూ ఢిల్లీ III | ఢిల్లీ లోని ఈశాన్య, మధ్య, షాహదారా, తూర్పు మరియు ఆగ్నేయ జిల్లాలు | **bonewdelhi1@rbi.org.in** (బిఓ కొరకు) **odtnewdelhi1@rbi.org.in** (ఒడిటి కొరకు) |

ఏప్రిల్ 26, 2019 నాటి పత్రికా ప్రకటనలో ప్రకటించినట్లుగా, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల కోసం అంబుడ్స్మన్ పథకం క్రింద ప్రాదేశిక అధికార పరిధి మారదు.

**యోగేశ్ దయాల్**
**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/3085**